www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 4 నవంబర్ 2024
5
అన్నమయ్య

నేడు యథావిధిగా 'ప్రజాసమస్యల పరిష్కార వేదిక'

ప్రజాశక్తి-రాయచోటి

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 30న సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో యథావిధిగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

ప్రభుత్వ బడిని బతికించుకుందాం

మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

పాలకుల విధి విధానాల వల్ల ప్రభుత్వ బడి నిర్వీర్యం అవుతుందని, కాపాడుకోవడానికి యుటిఎఫ్ నిరంతరం కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ, మాజీ ప్రొటెం చైర్మన్ విఠపు బాల సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అన్నమయ్య జిల్లా యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ నిర్వహించారు. ఈ సభకు విఠపు బాల సుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా యూటిఎఫ్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ అనుకూల విధానాల కారణంగా పేదలకు చదువులు దూరం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా రంగం బాగుపడాలంటే యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణ కోసం నడుం బిగించాలని పిలుపు నిచ్చారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ స్తంభాలుగా యుటిఎఫ్ పనిచేస్తో ందన్నారు. ఒక ఉపా ధ్యాయ సంఘం లక్ష సభ్యత్వాలతో రాష్ట్రంలోనే బలమైన సంఘంగా ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంది ఒక్క యూటిఎఫ్ మాత్రమేనని గర్వంగా చెప్పుకోవ చ్చునన్నారు. ఈ ఒరవడినిని కొనసాగిస్తూ,

మహాసభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

నిజాయితీ నిబద్ధత తో కార్యకర్తలు పనిచేయాలని ఉద్బోధించారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హరిప్ర పసాద్ మాట్లాడుతూ కార్పొరేట్‌కు అనుకూలంగా ప్రభుత్వాలు పని చేస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాలరాస్తోందని పేర్కొన్నారు. కార్పొరేట్ ప్రయోజనాలే పరమావధిగా పని చేయడం వల్ల వేల కోట్లు ప్రభుత్వం బకాయిలు పడుతోందన్నారు. 13వ పిఆర్‌సి ఊసే ఎత్తడం లేదని, నెలవారి ప్రమోషన్ పక్కన పెట్టారని వాపోయారు. యుటిఎఫ్ వీటన్నిటిని సాధించి తీరుతుందని, త్వరలోనే ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి పి. బాబురెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులు, పెన్షనర్లలో ఏర్పడిన అసంబద్ధతను తొలగించ చడంతో పాటు వెంటనే ప్రమోషన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కూల్ అసిస్టెంట్లకు జె.ఎల్. ప్రమోషన్లు ఇవ్వాలని, విరమణ కారణంగా ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయడంతో పాటు ప్రధానోపాధ్యాయ పోస్టులను ఇవ్వా లన్నారు. ఉపాధ్యాయుల ప్రయోజనాలు, విద్యార్థుల భవిష్యత్తు కోసం యుటి ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ స్వర్ణోత్సవ మహాసభకు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్, గౌరవా ధ్యక్షులు సుధాకర్ నాయుడు, సభ్యులు హేమలత, చంద్రశేఖర్, పురం వెంకట్ర మణ, శివారెడ్డి, ఆదినారాయణ, భాస్కర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, అన్నమయ్య జిల్లా కేడర్ పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిని గాలికి వదిలేసిన వైసిపి

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బి.సి. జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి- రాయచోటి

వైసిపి ప్రభుత్వం అన్నమయ్య జిల్లా అభివృద్ధిని గాలికి వదిలేసిందని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బి.సి. జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం రాయచోటి కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాను జగన్ ప్రభుత్వం గాలికి వదిలేయడంతో పాటు ఎలాంటి మౌలిక వసతులు కల్పించలేదని విమర్శించారు. సొంత జిల్లాను మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏ విధంగా అభివృద్ధి చేశాడో చూస్తుంటే తెలుస్తోందని వాపోయారు. జగన్మోహన్ రెడ్డి కొన్ని వేల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దోచుకున్నారని చెప్పారు. కడప జిల్లా ప్రజలు చాలా సార్లు జగన్మోహన్ రెడ్డికి ఎన్నో సీట్లు ఇచ్చారని, కానీ సొంత జిల్లా కడపను అభివృద్ధి చేయలేదన్నారు. గుర్తించి ప్రజలు ఎన్‌డిఎ కూటమికి అవకాశమిచ్చారని చెప్పారు. రెవెన్యూ వ్యవస్థను మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పనసన్నుల్లో సర్వనాశనం చేసి దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. గత ప్రభుత్వం ఏమి చేసిందయ్యా గొప్పగా అభివృద్ధి అంటే లిక్కర్ మాఫియా, సాండ్ మాఫియా, ల్యాండ్ మాఫియా ఇలా చెప్పుకుంటూ పోతే ఏ పేర్లు పెట్టినా ఆ కుటుంబానికి చెల్లుతుందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో పైన ముఖ్యమంత్రి, కింద మంత్రులు కలిసి దోపిడీ చేశారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. ఫ్రీ ఓల్డ్ భూముల పై

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి

విచారణ చేయిస్తున్నామన్నారు. మదనపల్లి సబ్ కలెక్టర్ దగ్ధం కేసులో ఎవరున్నారో వారిని బయటికి తీసుకొస్తామన్నారు. ఏ ఒక్క ప్రతిపక్ష నాయకుడికి దక్కని స్థానం జగన్‌కు దక్కిందన్నారు. దేశ చరిత్రలోనే గొప్ప స్థానం దక్కిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని ఆరోపించారు. అనంతరం రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలల లోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు 80 శాతం అందంగా అధికారి యంత్రాంగం పనిచేశారన్నారు. జిల్లాలో గత ప్రభుత్వంలో జిల్లా కేంద్రంలో మౌలిక వసతులు ఎక్కడ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. కనీసం పర్మనెంట్ భవనాలు ఒక్కటి కూడా నిర్మించలేదని ఆరోపించారు. రాబోయే రోజులలో ఇన్‌ఛార్జి మంత్రి సహకారంతో సొంత భవనాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ ప్రాంత ప్రజా ప్రజల ఓట్లతో గెలిచిన ఎంపీ మిథున్ రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి సమావేశానికి హాజరు కాకపోవడం హేయమైన చర్య అన్నారు. రాయచోటి నియోజకవర్గం జిల్లాను మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో కలెక్టర్ శ్రీధర్, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రాజు పాల్గొన్నారు.

స్థల ప్రదాత సంపత్‌కుమార్

వైవీయూ ఇన్‌ఛార్జి విసి కె.కృష్ణారెడ్డి

సంపత్‌కుమార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విసి

ప్రజాశక్తి - కడప అర్బన్

'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ నివసించిన బంగళా స్థలాన్ని బ్రౌన్ స్మారక గ్రంథాలయ ఏర్పాటుకు విరాళమిచ్చి సిపి బ్రౌన్‌కు వెలుగునిచ్చిన స్థలదాత సి.కె.సంపత్ కుమార్ అని యోగివేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ విసి ఆచార్య కె.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయ స్థలదాత 'సి.కె.సంపత్ కుమార్' 84వ జయంతి స్మారకోపన్యాసం ఆదివారం నిర్వహించారు. తొలుత అతిథులంతా కలసి స్థలదాత ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ సంపత్ కుమార్ గ్రంథాలయ నిర్మాణానికి 20 సెంట్ల స్థలమివ్వడమే కాక, సి.పి.బ్రౌన్ మెమోరియల్ ట్రస్టుకు అధ్యక్షులుగా సేవలందించి, సంస్థ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. అందుకు కృతజ్ఞతగా సి.కె.సంపత్ కుమార్ జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించేలా చర్యలు చేపట్టి, ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఆ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సభాధ్యక్షులు, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ 1976లో ఆచార్య జి.ఎన్.రెడ్డి, బంగోరె, ఆరుద్ర, ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి కలసి బ్రౌన్ నివసించిన బంగళా శిథిలాలను గుర్తించి, ఆ స్థానంలో బ్రౌన్ స్మారక గ్రంథాలయ నిర్మాణం చేపట్టాలని అప్పటి కలెక్టర్ డాక్టర్ పి.ఎల్.సంజీవరెడ్డిని కోరారన్నారు. ఆ సమయంలో స్థలదాత సి.ఆర్.కృష్ణస్వామి ప్రస్తావన వారి మధ్య వచ్చినట్లు, ఆయన్ను స్థలం ఇవ్వమని కోరగా అంగీకరించారని, ఆయన మరణానంతరం తండ్రికి తగ్గ తనయుడుగా ఆయన మాటను నిలబెడుతూ సంపత్ కుమార్ స్థలాన్ని బహూకరించడం గొప్పవిషయమన్నారు కార్యక్రమంలో . యోగివేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, ఆచార్య మాడభూషి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి పాల్గన్నారు.

కాట్వా పీలేరు అధ్యక్షులుగా సుధాకర్ బాబు

ప్రజాశక్తి-పీలేరు

ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (కాట్వా) పీలేరు నియోజకవర్గ అధ్యక్షుడిగా పోతంశెట్టి సుధాకర్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ప్రధాన ఉన్నత పాఠశాలలో పీలేరు నియోజకవర్గ కాట్వ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కాట్వా రాష్ట్ర కోశాధికారి పోతంశెట్టి రమేష్, చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు పోకల తాతయ్య ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీలేరు నియోజకవర్గ అధ్యక్షుడిగా పోతంశెట్టి సుధాకర్ బాబు, ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి శ్రీనివాస రావు, ఆర్థిక కార్యదర్శిగా పసల సుధాకర్, ఉపాధ్యక్షులుగా సద్దల పుష్పలత, ఇమ్మడి శ్రీనివాసులు, త్రినాధరావు, ఉదయ్ కుమార్, కార్యదర్శులుగా తిరుమల కిషోర్ కుమార్, శిరీష, రెడ్డి వరప్రసాద్, గౌరవ అధ్యక్షులుగా ఎర్రంశెట్టి రామకృష్ణలను ఎన్నుకున్నట్లు చెప్పారు. కాపు విద్యార్థులకు మంచి విద్య, భవిష్యత్తును అందించడానికి తగు ప్రోత్సాహకాలను అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం కాట్వా రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన పోతంశెట్టి రమేష్ ను కాట్వా నాయకులు, పీలేరు పట్టణ బలిజ ప్రముఖులు గౌరవంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చీళ్ళ రెడ్డప్ప, జిల్లా నాయకులు ఎర్రంశెట్టి వెంకటరమణ, సద్దల కళావతి, పట్టణ బలిజ ప్రముఖులు పాల్గొన్నారు.

కాట్వా సమావేశంలో పాల్గొన్న సంఘ నాయకులు

జిల్లా సమగ్రాభివృద్ధికి
సమన్వయంతో పనిచేయాలి

డిఆర్‌సి సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బి.సి. జనార్ధన్‌రెడ్డి

డిఆర్‌సి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బి.సి. జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రోడ్లుభవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్ర సాద్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాధరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కిషోర్‌కుమార్‌రెడ్డి, షాజహాన్‌బాషా, అరవశ్రీధర్, ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, జెసి ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఒ మధుసూదన్, ఆర్‌డిఒలు హాజరయ్యారు.

సమావేశంలో రెవెన్యూ, పిఆర్ఎస్, సామాజిక పింఛన్లు, పౌరసరఫరాలు, దీపం-2, అన్నాక్యాంటీన్లు, ఉచిత ఇసుక విధానం అమలు, రోడ్లు భవనాలు, రవాణా, వ్యవసాయ అనుబంధ శాఖలు, వైద్య ఆరోగ్యం, విద్య, పంచాయతీరాజ్, విద్యుత్, ఇరిగేషన్, గ్రామ, వార్డు సచివాలయ పనితీరుపై చర్చించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి మంత్రి మాట్లాడుతూ తాను జిల్లాకు రావడం ఇదే మొదటి సారి అని, అయినప్పటికీ అన్నమయ్య జిల్లాలోని కలెక్టర్‌తో, ప్రజాప్రతినిధులతో జిల్లా అభివృద్ధిపై చర్చిస్తూనే ఉన్నానని చెప్పారు. మదనపల్లి సబ్‌కలెక్టర్ కార్యాలయానికి సంబంధించిన భూ కుంభకోణం, ఎన్‌టిఆర్ పింఛన్ల పంపిణీ, జాతీయ రహదారుల పనులు, ఉచిత ఇసుక విధానం, ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, కార్యకర్తల సమస్యలపై ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూనే ఉన్నానని తెలిపారు. పింఛన్ల పంపిణీలో జిల్లా రాష్ట్రంలోనే మూడో స్థానంలో ఉందని పేర్కొన్నారు. ఇందుకు కృషి చేసిన కలెక్టర్ శ్రీధర్‌కు, జెసి ఆదర్శ రాజేంద్రన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉచిత ఇసుక పాలసీ జిల్లాలో విజయవంతంగా అమలవుతోందని పేర్కొన్నారు. పలు చోట్ల అన్నా క్యాంటీన్లను మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంబించారని చెప్పారు.

జిల్లాలో భూ సమస్యలను పరిష్కరించడానికి ఒక నూతన కమిటీని ఏర్పాటు చేసి వివిధ రకాలైన భూ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ప్రభుత్వ సంస్కరణలు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు కావాలన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్ల పేదలకు చెందాల్సిన అసైన్డ్ భూములను కొంతమంది అక్రమంగా దోచుకున్నారు. వాటన్నిటిపై తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సర్వే, ల్యాండ్ రికార్డుకు సంబంధించి కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో 138 గ్రామాలలో రీ సర్వే ప్రక్రియ జరుగుతుందని, 80 గ్రామాలలో ఈ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన 58 గ్రామాలలో త్వరలో పూర్తవుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియ వల్ల ప్రజల సమస్యలు ఎదుర్కొం టున్నారని, నిర్దిష్ట కాలపరిమితతో పరిష్కరించాలని పేర్కొన్నారు. పీలేరు నియోజకవర్గంలోని 43 గ్రామాలలో ఈ సర్వే వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. రీ సర్వే ప్రక్రియ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో దాదాపు 2 లక్షలకు పైగా పెన్షన్లు ఇస్తున్నామని చెప్పారు. ఈ అంశంపై పీలేరు, మదనపల్లి, రైల్వేకోడూరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పార్టీ కార్యకర్తలనే పేరుతో అర్హులైన పింఛనుదారులకు కూడా పింఛను తీసేశారని, దీనిపై తగిన చర్యలు తీసుకొని వారికి పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన అందరికీ పెన్షన్ అందేలా, అనర్హులకు పింఛను అందకుండా చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాజ్యసభ ఎంపీ మేడారఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ నానో ఫర్టిలైజర్స్‌ను ఉపయోగించే విధంగా రైతులకు తగిన శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. మదనపల్లి ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు పల్లెలలో రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. ఇన్‌ఛార్జి మంత్రి జిల్లాలో ఎరువులను డ్రోన్ల ద్వారా పంపిణీ చేసే విధానాన్ని అమలు చేయాలని, నానో ఫర్టిలైజర్స్‌ను ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో టమాట మామిడి ,అరటి పంటల ఉత్పత్తి చాలా ఎక్కువగా ఉంటుందని 16 రకాల పంటలకు ఎన్‌ఆర్‌ఇజిఎస్‌తో సమన్వయం చేసుకుని అభివృద్ధి చేస్తున్నామన్నారు. మంత్రి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేసి రైతులకు భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అందరూ కలిసిమెలిసి జిల్లా అభివృద్ధి కి కృషి చేయాలన్నారు.

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల కొద్దికాలంలోనే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. వంద రోజుల్లో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంతో వాడవాడలో ప్రజల వద్దకు వెళ్లామని చెప్పారు. జిల్లాలో సుమారు 65 లక్షల పెన్షన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. మొదటి మంత్రివర్గ సమావేశంలోనే నిరుద్యోగుల కోసం డిఎస్‌సిని ప్రకటించి ప్రజల ప్రభుత్వంగా నిరూపించుకుందని పేర్కొన్నారు. కరువు మండలాల్లో రైతులకు, కర్షకులకు, ప్రజలకు ఇన్‌ఛార్జి మంత్రి ఆధ్వర్యంలో పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. . రెవెన్యూ శాఖకు సంబంధించి వివిధ అంశాలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పవర్ పాయింట్ ద్వారా కమిటీకి వివరించారు. అన్నమయ్య జిల్లాలో 30 మండలాలకు గాను 19 మండలాలను కరువు మండలాలుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని వివరించారు. జిల్లా మంత్రి తోపాటు శాసనసభ్యులు, ఎమ్మెల్సీలందరి సహ కారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలో కె.వి పల్లి పల్లి, ఇంకా చాలా కరువు మండలాలున్నాయని, వాటిని గుర్తించి సమగ్ర సమీక్ష చేయాలని కలెక్టర్‌కు సూచించారు. తిరస్కరించబడిన భూముల విషయంలో తప్పు చేసిన అధికారులను శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పేర్కొన్నారు. రీ సర్వే ప్రక్రియ వల్ల రైతులకు పంట రుణాలు, డ్రిప్పు రావడం లేదని చెప్పారు. ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విపత్తు నిర్వహణ శాఖ వారు తీసుకుంటున్న పారామీటర్లను మరొక్కసారి సమీక్ష చేసి నిజంగా కరువు వల్ల ఇబ్బంది పడుతున్న మండలాలను కరువు ప్రాంతాలుగా గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు, జేసి ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఒ మధుసూదన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కమిటీ సభ్యులు బాధ్యతగా పనిచేయాలి

బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌతమ్ కుమార్

ప్రజాశక్తి - రాయచోటి

బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులందరూ బాధ్యతగా పనిచేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్‌జిఒ హోమ్‌లో బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అబ్బవరం యుగంధర్ అధ్యక్షతన నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా బహుజన్ సమాజ్ పార్టీ సత్తాను చూపించి, జిల్లావ్యాప్తంగా అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కమిటీలోని సభ్యులందరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని కార్యకర్తలను ఆదేశించారు. అనంతరం నూతన జిల్లా కమిటీ సభ్యులుగా జిల్లా అధ్యక్షుడు అబ్బవరం యుగంధర్, జిల్లా ఇన్‌ఛార్జి మిద్దెపల్లి బాలాజీ, జిల్లా ట్రెజరర్ పి.గంగాధర్, జిల్లా సెక్రటరీ యస్.మహేష్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివకుమార్‌ను ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ మొత్తం సమర్థవంతంగా పనిచేసి, ఆరు నియోజకవర్గాల కమిటీలను తక్షణం పూర్తి చేసి, అన్నమయ్య జిల్లాలో బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బిఎస్‌పి నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గౌతమ్‌కుమార్

పచ్చదనాన్ని పెంపొందిద్దాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మొక్కలు నాటి తద్వారా పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందిద్దామని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పిలుపునిచ్చారు. ఆదివారం 30, 34 వార్డులలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జనసేన నాయకులు దారం అనిత, టిడిపి నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, దుబ్బిగాళ్ల భాస్కర్, తమ్మిశెట్టి రామకృష్ణ, మార్వారి నాగార్జున బాబు, గౌస్ అజాం, బాబా, వెంకటేష్ తదితరులు ఎమ్మెల్యే కు ఘనస్వాగతం పలికారు. అందరితో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటి నీరుపోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృక్షసంపద నానాటికీ తరిగిపోతోందని, దీంతో వాతావరణ కాలుష్యం అమాంతం పెరిగిపోయి మానవాళికి తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. విపరీతంగా చెట్లను నరికివేయడం సమాజానికి చేటని అన్నారు. మదనపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఓ యజ్ఞంలా చేపట్టి పచ్చదనాన్ని పెంపొందించేందుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి శ్రేణులు, పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న కూటమి నాయకులు

మాజీ ఎమ్మెల్యే 'చింతల' విస్తృత పర్యటన

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పట్టణంలో విస్తృత పర్యటన చేశారు. ఆదివారం స్థానిక ఎంఎన్ఆర్ గార్డెన్స్ లో జరిగిన యర్రదొడ్డి నాగిరెడ్డి కుమార్తె వై. హర్షిత, టిటిడి కళ్యాణమండపంలో గోరంట్లపల్లి వైసిపి నాయకులు కంభం వెంకటరమణారెడ్డి కుమారుడు కె.పవన్‌కుమార్‌రెడ్డిల వివాహ మహోత్సవ కార్యక్రమాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని ప్రకాశం రోడ్డులో వైసిపి నాయకులు దేశిరెడ్డి గిరినాథ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో నివాసం ఉంటూన్న మాజీ ఎంపిపి డాక్టర్ కదిరి వెంకట్రామయ్య ఇంటికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి పలకరించారు. మండలంలోని ఒంటిల్లు గ్రామంలో వైసిపి సీనియర్ నాయకులు వెంకటసుబ్బా నాయుడు, చంద్రబాబు అనారోగ్యంగా ఉన్నారని తెలిసి వారిరువురి ఇళ్ళకు వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం కార్యకర్తలతో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చివరిగా కలికిరి మండలం, గడి కస్పాలో సర్పంచ్ ఇస్తియాక్ అహమ్మద్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో పీలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్‌బాషా, దండు జగన్మోహన్ రెడ్డి, ఆనంద, మునీర్, ఆబిద్, ద్వారకనాథరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికలకు ఓటరు జాబితా సిద్ధం

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ పాలకవర్గానికి ఈ నెల 29న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు మదనపల్లి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ సిఇఒ పివి.ప్రసాద్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితాను అన్ని బ్రాంచీలలో ఆదివారం నుంచి 10 వరకు నోటీస్ బోర్డులో ఉంచామని తెలిపారు. ఓటరు లిస్టులో ఎవరికైనా అభ్యంతరాలు రంటే 10లోపు అభ్యంతరాలు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని తెలిపారు. తర్వాత వచ్చు అభ్యంతరాలు అనుమతించబడవని, 11న తుది ఓటరు జాబితాను ప్రకటిస్తామని తెలిపారు.

ఇన్‌ఛార్జి మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న రూపానందరెడ్డి, శ్రీధర్

అభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కోరినట్లు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌లు పేర్కొన్నారు. ఆదివారం రాయచోటిలో నిర్వహించిన డిఆర్‌సి సమావేశం అనంతరం మంత్రులను కలిసి నియోజకవర్గ సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల కాలంలోనే ప్రజల కు ఇచ్చిన హామీలు నెరవేరుస్తోందని అన్నారు. వంద రోజుల్లో ఇది మంచి ప్రభుత్వమని ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని తెలిపారు. గ్రామసీమల్లో వెలుగులు నింపడానికి పలెపండుగ కార్యక్రమంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలకు పరిష్కారం చూపినట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా ప్రజలకు ఉచితంగా ఇసుకను అందజేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి, పంతగాని నరసింహప్రసాద్, తాతంశెట్టి నాగేంద్ర, లారీ సుబ్బరాయుడు, తమ్మెద తిరుపాల్, జోగినేని మణి, పగడాల చంద్రశేఖర్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి మంత్రిని కలిసిన 'పంతగాని'

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డిని టిడిపి యువ నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్ కలిసి ఘనంగా సన్మానించారు. ఇన్‌ఛార్జి మంత్రి మొదటిసారి జిల్లాకు రావడంతో పంతగాని మంత్రితో పాటు రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి రైల్వే కోడూరు నియోజకవర్గం రాజకీయ స్థితిగతులు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రులతో చర్చించినట్లు తెలిపారు.

గ్రామాల్లో రిజిస్ట్రేషన్ సేవలు పునరుద్ధరణ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లె సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో తంబళ్లపల్లె, పెద్దమండ్యం, మొలకలచెరువు, పిటిఎం మండలాల్లోని 17 గ్రామాల్లో వ్యవసాయ భూములకు సంబంధించి నిలిచిన రిజిస్ట్రేషన్ సేవలు తిరిగి పునరుద్ధరించినట్లు సబ్ రిజిస్టర్ ఉదయ్‌కిరణ్‌రెడ్డి తెలిపారు. గతంలో రీ సర్వే పూర్తయిన నాలుగు మండలాల్లో 17 గ్రామాల్లో పలు సాంకేతిక కారణాల వల్ల వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోయాయని అన్నార. ఈ గ్రామాలలో రిజిస్ట్రేషన్ నుంచి పోయి భూములు అమ్మకాలు కొనుగోలు జరక్క పలువురు రైతులు ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నట్లు తెలిపార. ఈ విషయాన్ని జిల్లా రిజిస్టర్ శ్రీనివాసులు తంబళ్లపల్లి సబ్ రిజిస్టర్ ఉదయ్ కిరణ్‌రెడ్డిలు రాష్ట్రస్థాయి రిజిస్ట్రేషన్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వారు సమస్యలు పరిష్కరించడంతో నిలిచిన రిజిస్ట్రేషన్ సేవలు తిరిగి అందుబాటులోకి వచ్చాయని అన్నారు. మండలంలో పంచాలమర్రి, ఎర్రసాని పల్లె, కన్యమడుగు, రేణు మాకుల పల్లె, కుక్కరాజుపల్లి, మరిమాకులపల్లి, గంగిరెడ్డిపల్లె, కొట్ల పల్లె, కోటకొండ, జింజర పెంట, పెద్దమండ్యం మండలాల్లోని సిద్ధవరం, శివపురం ములకలచెరువు మండలంలోని చెన్నప్పగారిపల్లె, నాయినిచెరువు పల్లె, మొలకలచెరువు పిటిఎం మండ లాల్లోని జగడంవారిపల్లె, పులికల్లు, గ్రామాలలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్స్ సేవలు పునరుద్దించినట్లు తెలిపారు. పంచాయతీల్లోని భూ అమ్మకదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు.

రోడ్డు ప్రమాదాలను నివారించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి -పుల్లంపేట

వాహనదారులు అప్రమత్తంగా ఉంటేనే రోడ్డు ప్రమాదాలు నివారించ వచ్చని ఎస్ఐ మోహన్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కడప- చెన్నై హైవే రోడ్డుపై ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు ప్రమాదాలు నివారించు కోవాలంటే హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్డు భద్రతా నియమాలు పాటించకుండా పోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయని అన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహర్‌తో అతికారి దినేష్

నాదెండ్ల మనోహర్‌ను కలిసిన దినేష్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌ను ఆదివారం రేణిగుంట విమానాశ్రయంలో జనసేనపార్టీ రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయ కర్త అతికారిదినేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సన్మానించి నందలూరు సౌమ్యనాథుడి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆయన వెంట కొట్టే శ్రీహరి, మస్తాన్ రాయల్ పాల్గొన్నారు.

శాంతితోనే సుఖమయ జీవితం

ప్రజాశక్తి - కడప అర్బన్ : శాంతితోనే సుఖమయ జీవితం లభిస్తుందని మరియాపురం పీఠాధిపతి గాలి బాలి పేర్కొన్నారు. ఆదివారం మరియాపురంలోని సెయింట్ మేరీస్ కథడ్రిల్ చర్చిలో పీఠాధిపతిగా 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విశేష ప్రార్థనలో సందేశం ఇచ్చారు. శాంతియుత వాతావరణం విలసిల్లాలని ఆకాంక్షించారు. తాగు బిషప్‌గా 32 సంవత్సరాలు గుంటూరు పీఠంలో ఉంటూ సేవలు అందించామన్నారు. అనంతరం ఆరేళ్లుగా కడపకు వచ్చి పనిచేస్తున్నామన్నారు. సుదీర్ఘకాలంగా ఎన్నో రకాల సేవలు అందించామని, పేదలు, అనాథల పట్ల సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నామన్నారు. కార్యక్రమంలో చర్చిల నిర్వాహకులు, క్రైస్తవ మత పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

బిషప్‌ను సన్మానించిన విజయ్ సుశీల్ కుమార్

కడప : మరియాపురం పీఠాధిపతి గాలి బాలి 40 సంవత్సరాల జూబిలీ వేడుకలు స్థానిక కడప నగరంలోని మరియపురం చర్చిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆ వేడుకలకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నంది మండలం విజయ సుశీల్ కుమార్ హాజరై బిషప్ గాలి బాలిరెడ్డిని శాలువా పూల దండతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలోజిల్లా కతోలిక కోశాధికారి ఫాదర్ సంబంటూరు సురేష్, ,మరియ పురం చర్చి గురువు మరియన్న, అర్యోగ మాత చర్చి గురువు ప్రసాద్, గ్రామ పెద్దలు ఎన్ విజయరాజు, బాలయ్య, జార్జ్, భాస్కర్, కిషోర్ పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - ఖాజీపేట :అక్రమంగా మద్యం విక్రయించినా, బెల్ట్‌షాపులు నిర్వహించినా కఠినచర్యలు తప్పవని సిఐ ఆర్.మోహన్ హెచ్చరించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్‌షాప్‌లు నిర్వహించవద్దన్నారు. మద్యం దుకాణాదారులు బెల్ట్‌షాప్‌ల వారికి సహకరిస్తున్నట్లు తెలిస్తే ఉపేక్షించేది లేదని సిఐ హెచ్చరించారు. బెల్ట్‌షాపులకు సంబంధించి గ్రామాల్లో ఎవరికైనా సమాచారం తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాంటి వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

హైవే బ్రిడ్జికి మరమ్మతులు చేయండి :'సిటు'

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని కడప-చెన్నై హైవేలో గల పుల్లంగేరుపై నిర్మించిన ఆర్అండ్‌బి రోడ్డు బ్రిడ్జి కూలడానికి సిద్ధంగా ఉందని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం యూనియన్ నాయకులతో కలిసి బ్రిడ్జిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిడ్జికి గండ్లు, హైవేలో బస్సులు, లారీలు వంటి భారీ వాహనాలు వెళుతున్నప్పుడు బ్రిడ్జి మొత్తం ఊగుతుందని అన్నారు. దీనిపై వెంటనే ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారులు విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారని వరదలు వస్తే పిల్లర్స్ గట్టిదనం లేదని వరదలకు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని అన్నారు. తక్షణం ఇనుప స్తంభాలతో రక్షణ చర్యలు తీసుకోవాలని లేదా వాహనాలను దారి మళ్ళించాలని పేర్కొన్నారు. ఎప్పటికైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే బ్రిడ్జి మరమ్మత్తులు చేయకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు ఆటో టాటా మ్యాజిక్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు పి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సుధాకర్, పెంచలయ్య, గంగాధర్, భారత్, నాగరాజు, శివ, రమణ పాల్గొన్నారు.

బ్రిడ్జిపై గంతలు చూపుతున్న సిఐటియు నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : మంత్రి

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి -చిన్నమండెం

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా క్రీడ, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని బోరెడ్డిగారిపల్లెలోని తన స్వగృహంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. వివిధ శాఖల అధికారులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజాదర్బార్‌కు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశించారు.

వైసిపి నుంచి టిడిపిలోకి పలువురు చేరిక

ప్రజాశక్తి-వీరబల్లి

సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం వైసిపిని వీడేందుకు ఆ పార్టీ నేతలు సిద్ధమవుతున్నారు. మండలంలోని వంగిమళ్ళ గ్రామం, డి.రాచపల్లి గ్రామ ప్రజలు వైసిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి తిరుగులేని విజయం సాదిస్తున్నారు. ప్రస్తుతం ఆ పార్టీని గ్రామాల్లోని ముఖ్య నాయకులతో సహ ఆదివారం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి బాల సుబ్రహ్మణ్యం, మండల టిడిపి నాయకుడు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 మంది కార్యకర్తలతో పాటు వంగిమళ్ల సర్పంచ్ సరస్వతమ్మ, ఎంపిటిసి నాగులయ్య, మాజీ జడ్‌పిటిసి అన్నయ్య, వై.మధుసూదన్ రెడ్డి, బాబు రెడ్డిలను టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధు సూదన్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపికి వంగిమళ్ళ గ్రామాన్ని కంచుకోటల మారుస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు జయచంద్రారెడ్డి, రెడ్డయ్య, గ్రామ నాయకులు వెంకట కృష్ణారెడ్డి, డీలర్ బాబు, శివారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, చింతల రవి ,శ్రీనివాసులురెడ్డి, రెడ్డయ్య పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలోకి చేరిన వారితో బాలసుబ్రమణ్యం

ఇన్‌ఛార్జి మంత్రి దృష్టికి పలు సమస్యలు : 'చమర్తి'

ఇన్‌ఛార్జి మంత్రితో కలిసి సన్మానం అందుకుంటున్న జగన్‌మోహన్‌రాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి దృష్టికి రాజంపేటకు సంబంధించి ప్రధాన సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరినట్లు టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు పేర్కొన్నారు. ముఖ్యంగా అన్నమయ్య ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రాంత రైతుల ఆశలు చిగురించేలా చర్యలు చేపట్టాలని అడిగినట్లు పేర్కొన్నారు. రాజంపేటకు సంబంధించి అభివృద్ధి విషయంలో పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించాలని, రాజంపేటలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. గాలేరు-నగిరి కాలువలను త్వరితగతిన పూర్తి చేస్తే ఇక్కడ ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రోడ్లు, రైలు, విమాన రవాణాకు అనుగుణంగా ఉన్న రాజంపేట పై ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లా కేంద్రం ఏర్పాటు దిశగా కూడా అడుగులు వేయాలని మంత్రి దృష్టి తీసుకెళ్లినట్లు తెలిపారు.. అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని, ఇన్చార్జి మంత్రి జనార్దన్ రెడ్డిని, ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి, చమర్తి జగన్మోహన్ రాజులను దుశ్శాలువాతో సన్మానించారు.

ఐఎఎస్ సాధనకు మార్కులతో సంబంధమే లేదు

- ఐఎఎస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మయ్య

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఐఎఎస్ సాధనకు టెన్త్, ఇంటర్, డిగ్రీ మార్కులతో సంబంధమే లేదని ఐఎఎస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మయ్య తెలిపారు. స్థానిక కొర్రపాడు రోడ్డులోని కామిశెట్టి సుబ్బారావు, చెన్నమ్మ డిగ్రీ కళాశాలలో ఆదివారం సంస్కృతి స్వచ్ఛంద సంస్థ, డాక్టర్ లక్ష్మయ్య ఐఎఎస్ అకాడమీ సంయుక్తంగా సివిల్స్‌పై ఆసక్తి కలిగిన మహిళలకు ఉచిత శిక్షణ అందించడం కోసం అర్హత పరీక్ష నిర్వహించారు. దాదాపు వంద మంది మహిళలు ఈ పరీక్ష రాశారు. కరస్పాండెంట్ నంద్యాల కొండారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిథిగా డాక్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ ఐఎఎస్ సాధనకు వార్తలు వినడం, దినపత్రికలు చదవడం, సామాజిక అవగాహన అవసరమన్నారు. సాధారణ ప్రజ్ఞ కలిగిన విద్యార్థులు కూడా రోజుకు 10 నుంచి 12 గంటలు కష్టపడితే లక్ష్యం సాధించగలరన్నారు. సభాధ్యక్షులు కరస్పాండెంట్ నంద్యాల కొండారెడ్డి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు తెలివితేటలతోపాటు సరైన దిశానిర్దేశం సూచించే గురువులను ఎన్నుకోవడం కూడా ప్రధానమన్నారు. డాక్టర్ లక్ష్మయ్య మార్గదర్శకత్వంపై తనకు నమ్మకముందన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన పులివెందుల ఆర్‌డిఒ భానుశ్రీ మాట్లాడుతూ సాధించాలనే తపన, కఠోరశ్రమ, సమయపాలన పాటిస్తే లక్ష్యం సాధించడం చాలా సులువైనపనని, తల్లిదండ్రుల ప్రోత్సాహం, సరైన కోచింగ్ సెంటర్‌నే ప్లాట్‌ఫామ్ గమ్యానికి చేరుస్తాయన్నారు. సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ సివిల్స్ బ్రహ్మ డాక్టర్ లక్ష్మయ్య పేద విద్యార్థులు వారి కలలను సాకారం చేసుకునేందుకు వారధిగా నిలవడం గర్వించదగ్గ విషయమన్నారు. డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీలో దాదాపు రూ.10లక్షలు ఖర్చయ్యే కోచింగ్‌ను సమర్థత కలిగి స్తోమత లేని విద్యార్థులకు డాక్టర్ లక్ష్మయ్య ఉచితంగా అందించడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు విశ్రాంత వ్యాయామ అధ్యాపకులు కోటా ఓబులరెడ్డి, గండికోట షేక్షావల్లి, కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందుల ఆర్‌డిఒ భానుశ్రీని సన్మానిస్తున్న నిర్వాహకులు

తల్లికి వందనం నిల్.. తండ్రికి ఇంధనం ఫుల్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

కూటమి పాలనలో తల్లికి వందన నిల్.. తండ్రికి ఇంధనం ఫుల్ అని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, ప్రొద్దుటూరు అసెంబ్లీ కాంగ్రెస్ సమన్వయకర్త షేక్ పూల నజీర్ పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కింద పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000 ఇస్తామని మ్యానిఫెస్టోలో చెప్పారని, విద్యా సంవత్సరం సగం పూర్తయినప్పటికీ ఇంత వరకు అతీగతీ లేదన్నారు. ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్లు సరఫరా చేస్తామని చేయడం లేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగభృతి వెంటనే అమలు చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఖరీఫ్ సీజన్ ముగిసినప్పటికీ 0.20పైసలు కూడా ఇవ్వలేదన్నారు. ఈ పథకం కాస్త అన్నదాత దుఃఖీభవ పథకంగా తయారైందన్నారు. గోరుచుట్టపై రోకటిపోటులా కరెంటు సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై రూ.6073కోట్ల అదనపు భారం మోపడం శోచనీయమన్నారు. ఏరు దాటినంత వరకు ఓడ మల్లన్న దాటినాక బోడి మల్లన్న అనే ధోరణి మాని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. కరెంటు సర్దుబాటు ఛార్జీలు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.

5న కొండయ్య స్వామి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - మైదుకూరు(చాపాడు)

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ధరణి తిమ్మాయిపల్లి గ్రామం పూసయ్యగారి ఆశ్రమంలో నీళ్ల స్వామిగా పిలిచే అవధూత కొండయ్య స్వామి 43వ జన్మదిన వేడుకలను ఈనెల 5 ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన భక్తులు తెలిపారు. వేడుకల్లో భాగంగా మంగళవారం నుంచి 9వ తేదీ శనివారం వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 5 నుంచి నిత్య అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. 6న బుధవారం నుంచి 9న శనివారం వరకు వివిధ ఎడ్లచే బండలాగుడు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. 6న రూ.3లక్షల జాక్‌పాట్ పోటీలు నిర్వహిస్తున్నారు.

ఉపాధ్యాయుల జీతాలు ఆలస్యం ఎందుకు?

ప్రజాశక్తి - వేంపల్లె

ఉపాధ్యాయుల జీత భత్యాల చెల్లింపులు అన్ని విభాగాల ఉద్యోగులతో సమానంగా ఒకే సమయంలో జరగాలని ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఎస్‌టి యు కార్యాలయంలో ఆదివారం సంఘ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల జీతాల చెల్లింపు విధానంలో ముందుగా ప్రభుత్వంలోని అన్ని విభాగాలకు జీతాలు చెల్లించిన తర్వాతనే ఉపాధ్యాయుల జీతాలు చెల్లించే విధానం సరైందికాదన్నారు. గత ప్రభుత్వం కూడా ఇలాగే చేసి, ఎన్నికల్లో పరాజయం చెందిందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు రెండవ శ్రేణి ఉద్యోగులు కాదని కూటమి ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. అందరితోపాటు సమా నంగా ఉపాధ్యాయుల జీతాలను కూడా చెల్లించేలా చర్యలు చేపట్టాలని ప్రభు త్వాన్ని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రభుత్వ బీమా సంస్థ ఎపిజిఎల్ఐ, ప్రావిడెంట్ ఫండ్‌లో పొదుపు చేసుకున్న సొమ్మును అత్యవసరాలకు ఇవ్వాలని కోరారు. ఉద్యోగ విరమణ, రుణం పెట్టుకున్న సందర్భంలోనూ చెల్లించాల్సిన పేమెంట్ విషయంలో కూడా ప్రావిడెంట్ ఫండ్ మార్చి 2024 వరకు చెల్లించలేదని తెలిపారు. సమావేశంలో ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంభం బాలగంగిరెడ్డి, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి నరెడ్డి సంగమేశ్వర్‌రెడ్డి, బాలయ్య పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో ఏర్పాటైన ట్రెండ్స్ షోరూం

ప్రజలకు అందుబాటులో ట్రెండ్స్ మార్ట్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

జిల్లాలోని కొత్తకోటలో తమ మొదటి నూతన ట్రెండ్స్ మార్ట్ ప్రారంభిం చినట్లు ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ 4176 అడుగుల విస్తీర్ణం గల ఈ నూతన ట్రెండ్స్ స్టోర్ అత్యాధునిక వసతులతో మంచి నాణ్యత, ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉందని పేర్కొన్నారు. ఈ స్టోర్ బి.కొత్తకోట ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కస్టమర్లు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మేన్స్ వేర్, కిడ్స్ వేర్, ఫ్యాషన్ యాక్సరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక, గొప్ప షాపింగ్ అనుభవం కోసం ఎదురుచూడవచ్చని పేర్కొన్నారు. ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు ఆఫర్ కింద రూ.3,499 షాపింగ్ చేస్తే రూ.249కి ఆకర్షణీయమైన బహుమతి పొందవచ్చని పేర్కొన్నారు. రూ.4,500 కొనుగోలుపై వినియోగదారులు రూ.1,500 విలువ గల కూపన్లు పూర్తి ఉచితంగా పొంద గలుగుతారని పేర్కొన్నారు.గొప్ప ఫ్యాషన్ షాపింగ్ అనుభవాన్ని ఆనందించడానికి ఇప్పుడు బి.కొత్తకోట వేదిక అయ్యిందని అన్నారు.

రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

మద్దిరేవుల దళితవాడలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండలంలోని మద్దిరేవుల బిల్డింగ్ దళితవాడలో ఆదివారం సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ, సూచన మేరకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిం చారు. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, జ్వరాలు ప్రబలు తున్నాయని, ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పరిస రాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. గ్రామంలోని రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భముగా దేవలంపల్లి పిహెచ్‌సి సిఇఒ దీప్తి మాట్లాడుతూ ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. గ్రామస్థులకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఎప్పటి కప్పుడు గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టు తున్నట్లు, అవసరమైనచోట బ్లీచింగ్ చల్లిస్తున్నట్లు పంచాయతీ కార్య దర్శి రజనీష్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో దేవలంపల్లె వైద్య బృందం సచివాలయం ఎఎన్ఎం విజయకుమారి, ఆశా కళావతి, పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

దాతల సహకారంతో గార్డెన్ నిర్మాణం

ప్రజాశక్తి-గాలివీడు : స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ముందు భాగంలో గేటుకు ఇటు అటువైపు దాతల సహకారంతో గార్డెన్‌ను ఏర్పాటు చేసినట్లు పాఠశాల ఉపాధ్యాయులు గౌస్ మోదీన్ పేర్కొన్నారు. దాత కొండ్రెడ్డి గుణశేఖర్ రెడ్డి గేటుకు ముందు భాగంలో రెండు వైపులా గార్డెన్ నిర్మాణానికి పూల కుండీలు ఏర్పాటుకు, చుట్టూ కంచ వేయడానికి పార్కు లోపల పూల మొక్కలతో పాటు గడ్డిని ఏర్పాటు చేయడానికి ఎంతో సహకారం అందించారని అన్నారు. వారి సహకారం వల్ల పాఠశాల లోపలికి ప్రవేశించే సందర్భంలో ఆహ్లాదకరమైన చల్లని వాతావరణంతో కూడిన పార్కు అందరికీ కనిపిస్తుందని అన్నారు.

పాఠశాల గేటుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన గార్డెన్

క్రైం కార్నర్

తల్లీబిడ్డల అదృశ్యం : కేసు నమోదు

ప్రజాశక్తి మదనపల్లె అర్బన్

తల్లి బిడ్డలు అదృశ్యం కావడంతో రెండో పట్టణ పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..తంబళ్లపల్లె మండలం ఎద్దులవారిపల్లి పంచాయతీ, జెన్నేవారిపల్లెకు చెందిన మల్లికార్జున కుటుంబం 12 సంవత్సరాల క్రితం మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లె మాయాబజార్‌కు వచ్చి స్థిరపడినట్లు తెలిపారు. వీరి కుమార్తె ధనుశ్రీని పీలేరుకు చెందిన భార్గవ్ కు ఇచ్చి 11ఏళ్ల క్రితం వివాహం జరిపించినట్లు తెలిపారు. వీరికి ఇద్దరు కుమారులు పార్థీవ్, ధనుష్‌లు ఉన్నారు. రెండు నెలల క్రితం భార్గవ్, ధనుశ్రీ దంపతులు పిల్లలతో కలిసి మదనపల్లి నీరుగట్టువారిపల్లిలో ఉంటున్న తల్లిదండ్రుల వద్దకు చేరుకున్నారని అన్నారు. ఇక్కడే నివాసం ఉంటూ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ధనుశ్రీ తన ఇద్దరు పిల్లలను తీసుకొని రెండు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్ళిందని తెలిపారు. ఆ తర్వాత ఇంటికి రాలేదని అన్నారు. తండ్రి మల్లికార్జున, భర్త భార్గవ్ లు పలుచోట్ల గాలించిన ఆచూకీ లభ్యం కాలేదని తెలిపారు. అదివారం రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారని, వారి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అదృశ్యమైన తల్లి, బిడ్డలు(ఫైల్ ఫొటో)

భర్త ఆచూకీ కోసం భార్య ఫిర్యాదు

ప్రజాశక్తి-చిన్నమండెం

మండలంలోని మల్లూరు గ్రామం కోడిదపల్లిలో నివాసమున్న మోడం కుమారి తన భర్త మోడం చౌడయ్య ఆదివారం ఉదయం నుంచి కనిపించలేదని ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. తొగట సామాజిక వర్గానికి చెందిన చౌడయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించే వాడని తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని కొర్లకుంట పంచాయితీ నాయనవారిపల్లికి చెందిన ఈడ గొట్టు వెంకటరమణ శనివారం రాత్రి పొలాలకు ఉపయోగించే పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. బంధువులు 108 ద్వారా రాయచోటి ప్రభు త్వాసుపత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు ఎఎస్ఐ వెంకటరమణ తెలి పారు. మృతునికి ఇద్దరు కుమారులు, ఒకరు కుమార్తె ఉన్నారని అన్నారు. మృతుడు తండ్రి నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అయన పేర్కొన్నారు.